క్లుప్తంగా

యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అండ్ స్పోర్ట్స్ అధ్వర్యంలో ఈనెల 24న నిర్వహించే యువ ఉత్సవ్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను శుక్రవారం స్థానికంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి



శంకుస్థాపన చేసిన స్థలంలో పెరిగిన మొక్కలను పరిశీలిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని మోడల్‌స్కూల్ వద్ద విద్యార్థుల కోసం బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్ అన్నారు. శుక్రవారం మోడల్‌స్కూల్ సమీపంలో గతంలో బస్‌షెల్టర్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. మూడేళ్ల క్రితం ఎమ్మెల్యే బస్‌షెల్టర్‌కు శంకుస్థాపన చేసినా ఇప్పటికీ నిర్మాణం కాలేదన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి బస్‌షెల్టర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జినుకల సురేశ్, జినుకల శివ, నల్ల శివ, వెంకటేశ్, యాదగిరి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న వెంకటనర్సయ్య

చౌటుప్పల్ : పట్టణంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థిని అక్షయ 2022–23 విద్యాసంవత్సరం పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరచడంతో శుక్రవారం పీఎస్‌వీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయ సంస్థ రిటైర్డ్ డిప్యూటీ సెక్రటరీ కె.వెంకటనర్సయ్య రూ.40వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి, పాఠశాల ప్రత్యేకాధికారి కె.భవాని, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సభకు తరలిరావాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో ఈనెల 27న నిర్వహించే తుంగతుర్తి నియోజకవర్గ ప్రగతి నివేదన సభకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ కోరారు. శుక్రవారం మండలంలోని పనకబండ గ్రామంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్ బత్తిని తిరుమలేష్, సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి, పొన్నబోయిన మత్స్యగిరి, సుదర్శన్, గోపాల్, ఉప్పలయ్య, బుచ్చయ్య, అంజయ్య, రాములు పాల్గొన్నారు.

జలదోపిడీ చేస్తున్న రైతులపై చర్యలు తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రహీంఖాన్‌పేట బిక్కేరువాగుపై నిర్మించిన చెక్ డ్యామ్‌లో వ్యవసాయ మోటార్లు వేసి జలదోపిడీకి పాల్పడుతున్న రైతులపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు తహసీల్దార్ ఎం.జయమ్మకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. తాగు, సాగునీరు సమస్య పరిష్కారం కోసం 2000 సంవత్సరంలో ప్రభుత్వం వాటర్ షెడ్ కింద చెక్ డ్యామ్‌ను నిర్మించినట్లు తెలిపారు. చెక్‌డ్యామ్‌తో తుక్కాపురం, పుల్లాయిగూడెం, రహీంఖాన్‌పేట గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు మెరుగు మల్లేశం, రాములు, యాదయ్య, ముత్యం, స్వామి, శోభ, కృష్ణ తదితరులు ఉన్నారు.

'హెరిటేజ్' సెంటర్ల పరిశీలన



రైతులను సన్మానిస్తున్న హెరిటేజ్ బృందం

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని ధర్మారెడ్డిగూడెంలో హెరిటేజ్ పాల సెంటర్‌ను ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎమ్.సాంబశివరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో హెరిటేజ్‌లో పాలు పోస్తూ అభివృద్ధి పథంలో నడుస్తున్న రైతులతో మాట్లాడి అనంతరం రైతులను సన్మానించారు. కార్యక్రమంలో హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ, ప్రాంతీయ అధికారి నర్సింగరావు, ట్రస్ట్ హెడ్ శ్రీనివాస్, మహేందర్, సిబ్బంది రాజేష్, ప్రశాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నిబంధనలకు నీళ్లు!

- విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు
- అనుమతి లేకుండానే ఏర్పాటు
- సరిగా శుద్ధి చేయకుండానే నీటి సరఫరా
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



క్యాన్లలో మంచినీటిని సరఫరా చేస్తున్న వ్యాపారులు

భువనగిరిటౌన్ : ప్యూరిఫైడ్ వాటర్ పేరిట కొందరు వాటర్ ప్లాంట్ల యజమానులు నిబంధనలకు నీళ్లు వదిలారు. అనుమతి లేకుండా ప్లాంట్ల ఏర్పాటు, ప్రమాణాలు పాటించకపోవడం, నిర్వహణ గాలికొదులుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. వేసవి కావడంతో 'మూడు ప్లాంట్లు..ఆరు క్యాన్‌లు' అనే తరహాలో వ్యాపారం జోరుగా సాగుతుంది. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

ప్రతి నెలా రూ.20లక్షలు ఖర్చు..

భువనగిరి మున్సిపాలిటీకి వచ్చే గోదావరి జలాలను తాగునీటి కోసం ప్రజలు వినియోగించడం లేదు. దీంతో పట్టణంలో అన్ని వార్డుల్లో కొనుగోలు చేసిన నీటి మాత్రమే తాగుతున్నారు. పట్టణంలో సుమారు 30కి పైగా వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. ఇందులో కేవలం 5నుంచి 10లోపు అనుమతి ఉన్నాయి. మున్సిపాలిటీలో 13వేల నివాసాలు ఉండగా ప్రతి నెలా వీరు రూ.20లక్షల వరకు తాగునీరు కోసం ఖర్చు చేస్తున్నారు. ప్లాంట్ల వ్యాపారులు ఒక్కో వాటర్ క్యాన్‌కు రూ.20 నుంచి రూ.35వరకు వసూలు చేస్తున్నారు.

నిర్ధారణ పరీక్షలు చేయకుండానే..

వాటర్ ప్లాంట్లలో నీటి నిర్ధారణ పరీక్షలు చేయడం లేదు. భారత ప్రమాణాల సంస్థ నిబంధనలు ఒక్కటి కూడా అమలు కావడం లేదు. మైక్రో బయోకెమిస్ట్రీలు అందుబాటులో లేకపోవడంతో పీఎస్, టీడీఎస్ పరీక్షలు చేయడం లేదు. ఐఎస్ఐ సర్టిఫికెట్లు కొన్నింటికి ఉన్నా ఏటా వాటిని రెన్యూవల్ చేసుకోవడం లేదు. అయినా అధికారులు ఇటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.

నిరంతర పర్యవేక్షణ ఉండాలి



మున్సిపాలిటీలో వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మినరల్ వాటర్ పేరుతో వచ్చే వాటర్ ప్లాంట్‌లో కెమికల్స్ అధికంగా ఉంటుంది. దీని వల్ల ప్రజల ఆరోగ్యం పాడవుతుంది. వాటర్ ప్లాంట్ యజమానులకు ఐఎస్ఐ అనుమతి ఉండాలి. ఆహారభద్రత అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు పర్యవేక్షణ కొరవడింది. కలెక్టర్ చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలి. వాటర్ ప్లాంట్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలి.

– కొడారి వెంకటేష్, వినియోగదారుల సంఘం అధ్యక్షుడు

నిబంధనలు గాలికి..

వాటర్ ప్లాంట్లలో పీహెచ్ స్థాయి 7కంటే తగ్గకుండా చూడాలి. ఆ స్థాయి తగ్గితే నీరు తాగిన ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ప్రజలకు కిడ్నీ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ప్రతీ వాటర్ క్యాన్‌పై నీటిని శుద్ధి చేసిన తేదీ, బ్యాచ్ నంబర్ వేయాల్సి ఉండగా ఎక్కడా కూడా అవి కనిపించే దాఖలాలు లేవు. ప్లాంట్ నిర్వాహకు బీఎస్ఐ అనుమతి, ఐఎస్ఐ నిబంధనలు పాటించాలి. ప్రతి మూడు నెలలకోసారి రా వాటర్ పరీక్షలు జరపాలని నిబంధనలు ఉన్నాయి. ఇవి ఏ ప్లాంట్లలో అమలకు నోచుకోవడం లేదు.

గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే గొంగిడి సునీత



బ్రిడ్జి పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

రాజాపేట : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బేగంపేట, రేణికుంట గ్రామాల మధ్య వాగుపై రూ.9కోట్ల 50లక్షలతో, పారుపల్లి వాగుపై రూ.12కోట్ల 60లక్షలతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం రేణికుంటలో రూ.10లక్షలతో నిర్మించిన పద్మశాలి సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని న్నారు. రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు బీమా, రైతు బంధు, బీసీల సంక్షేమం కోసం రూ.లక్ష రుణం, దళితుల కోసం దళితబంధు, మహిళా సంక్షేమం కోసం జీవన భృతి, ఒంటిరి మహిళ, కేసీఆర్ కిట్టు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. కేసీఆర్ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ శంకరయ్య, డీఈ బీల్యానాయక్, ఏఈ భరత్, ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు నాయకులు భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాజిరెడ్డి, బాలలక్ష్మి, జెల్ల భిక్షపతి, నీరటి బాలనర్సయ్య, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బొద్దుల భిక్షపతి, నాయకులు రేగొండ జగన్నాథం, బాలస్వామి, వెంకటేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాశాపాక దయాకర్, బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్‌రెడ్డి, కె.శ్రీనివాస్, మహేష్, లింగస్వామి, సైదులు ఉన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



భువనగిరి : శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



వలిగొండ : శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్‌గుప్తా, పట్టణ అధ్యక్షుడు ఉమాశంకర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, కవితనర్సింహాచారి, నాయకులు భాస్కర్, సంతోష్, మహమూద్, కపిల్, కోటి, నగేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బందారపు లింగస్వామి, బచ్చు శ్రీనివాస్, బోళ్ల సుదర్శన్, మారోజు అనిల్ కుమార్, సంతోష్, మురళి, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, నాతి భిక్షపతిగౌడ్, మజ్జిగ నరేష్, కోల సోమేష్, బోడ స్వామి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, ప్రధాన కార్యదర్శి పులిపలుపు మహేష్, రాజు, సిద్దులు, సందీప్, రాములు, సుభాష్, హనుమంతు పాల్గొన్నారు.

నిరుపేదల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహ

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం నిరుపేదల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో జరిగిన ప్రజా సంఘాల ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెరిగిన నిర్మాణ ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి రూ.3లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే అర్హులైన వారందరికీ పంపిణీ చేయాలన్నారు. ప్రజా సమస్యలపై ఈనెల 26న తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పగిళ్ల లింగారెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రసాదం రాఘవేంద్ర, ఉపునూతుల యాదగిరి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మండలంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈనెల 26న స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలో ప్రజాసంఘాల పోరాట వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 9సంవత్సరాలు గడిచినా డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదని ఆరోపించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వల్దాసు అంజయ్య, ఆవాజ్ నాయకులు యాకూబ్, జానీ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈనెల 26న సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, చీరిక శ్రీశైలంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇళ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, బీసీ కార్పొరేషన్‌లో రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో రామచంద్రం, మెరుగు వెంకటేశం, మల్లేశం, నర్సింహ, యాదగిరి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోవులను తరలిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి



పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

భువనగిరి : అక్రమంగా గోవులను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట భానుప్రసాద్ మాట్లాడుతూ.. త్వరలో రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా వందలాది గోవులను తరలిస్తున్నా పోలీసులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అంతకు ముందు వారు గోవులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లిఖార్జునచారి, గీసా అనంద్, చామ రవీందర్, అవినాష్, వినయ్, షిండే, సంతోష్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

బొమ్మలరామారం : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఇంటర్నల్ సీడ్ స్కాడ్ టీం సభ్యులు, భువనగిరి ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మర్యాల గ్రామంలో గల ఎరువులు, విత్తనాల దుకాణాల్లో శుక్రవారం ఆయన తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే ప్రతి రైతు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. దుకాణదారులు ఇష్టానుసారంగా అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు విక్రయించొద్దన్నారు. తనిఖీల్లో స్థానిక ఏఓ పద్మ, ఇంటర్నల్ సీడ్ స్కాడ్ టీం సభ్యులు యాదగిరిగుట్ట ఏఓ రాజేష్, రాజపేట ఏఓ మాధవి ఉన్నారు.

రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు : తెలంగాణ ప్రభుత్వం అందజేసే రైతు బంధుకు వానాకాలం సీజన్‌కు గాను రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కల్యాకరి స్వప్న కోరారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 18వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన వారు ప్రతులను వ్యవసాయ విస్తరణ అధికారులకు 26వతేదీ వరకు అందజేయాలన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నిక అధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రతికంఠం పూర్ణచందర్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ శ్రీనువాస్, ఉపాధ్యక్షుడిగా జెట్ట యాదగిరి, పాశికంటి లక్ష్మీనర్సయ్య, సోలిపురం ఎల్లారెడ్డి, కోశాధికారిగా తడక హరి నాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దొంతరబోయి న భాస్కర్, క్యాంప్ చైర్మన్‌గా ఎండీ అజీమోద్దీన్‌తో ఆరుగురు డైరెక్టర్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, చారి, ప్రభాకరరెడ్డి ఉన్నారు.

రైతులకు అవగాహన

రాజాపేట : మండల కేంద్రంలోని రైతువేదికలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ వలంటరీ కానుకంటి శ్రీశైలం శుక్రవారం రైతులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుల భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, నకిలీ విత్తనాలు, మందులు వంటి వాటితో ఇబ్బంది పడుతున్న రైతులు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు.

చెక్కులు అందజేత

బొమ్మలరామారం : మండలంలోని ఆయా గ్రామాల్లోని పలువురు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఆ గ్రామాల నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్‌గౌడ్, రామిడి ప్రభాకర్‌రెడ్డి, భరత్‌కుమార్, మల్లేష్, సుదర్శన్, నర్సింహ, నగేష్ పాల్గొన్నారు.

టీడీపీని బలోపేతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మన్నె సంజీవరావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్, రేవనపల్లి గ్రామాల్లో ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా ఆయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిపై కరపత్రాలతో ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మీసాల నర్సింహ, పట్టణ అధ్యక్షుడు బైరు లక్ష్మయ్య, భూషణం, మైసయ్య, అంజయ్య, మహేశ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం



తుర్కపల్లి : బీజేపీ పథకాలను వివరిస్తున్న బీజేపీ నాయకులు



అడ్డగూడూరు : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తుర్కపల్లి : మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్రమోదీ 9సంవత్సరాల్లో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తిరిగి సర్పంచ్ జక్కుల శ్రీవాణివెంకటేశ్ శుక్రవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో జక్కుల వెంకటేశం, బాలకృష్ణ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలి

అడ్డగూడూరు : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కూరాకుల వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. కార్యక్రమంలో నాయకులు సోమిరెడ్డి నర్సిరెడ్డి, ఎనుగు బీరుమల్లు, బండ యాదగిరి, శ్రీశైలం, కుమారస్వామి, సుధాకర్, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని జంగారెడ్డిపల్లెలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రధాని మోదీ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బొంత భాస్కర్, ఆవుల మల్లయ్య, ఆలకుంట్ల దయాకర్, ఎల్లయ్య, రాంచందర్, భిక్షపతి, ప్రమోదు, మల్లయ్య, దాసు, రామాచారి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషకాహార మహాసభలు



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ చంద్రకళ

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి, బాహదూర్‌పేట అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషకాహార మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో సీడీపీఓ చంద్రకళ పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని, ఐరన్, టాబ్లెట్స్ ప్రాముఖ్యతను సూచించారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, సూపర్‌వైజర్ ఉషారాణి, అంగన్‌వాడీలు కొరుటూరి బాలమణి, అన్నపూర్ణ, ఆయాలు, చిన్నారులు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : అక్షరాభ్యాసం చేయిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం బరువు తక్కువ ఉన్న పిల్లలకు బాలామృతం ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వసంత, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఆనందకుమార్ రెడ్డి సౌజన్యంతో వారి మామ స్వర్గీయ పైళ్ల మల్లారెడ్డి జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోట్‌పుస్తకాలు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరిపూర్ణాచారి, వైవీఎస్ రెడ్డి, వరమ్మ, శ్రీనివాస్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేతకు తీర్మానం

భువనగిరి : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్‌లో శుక్రవారం సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని ఎర్రంబెల్లిలో విద్యుదాఘాతంతో మృతి చెందిన రైతు గడ్డ కృష్ణస్వామి కుటుంబానికి సంఘం నుంచి రూ.5లక్షల ఆర్థికసాయం అందజేయాలని తీర్మానం చేసినట్లు చైర్మన్ మల్లారెడ్డి తెలిపారు.

సంక్షిప్త సమాచారం

- **అట్రాసిటి కేసు నమోదు**

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన బానోతు జమాల్‌ను అదే గ్రామానికి చెందిన దూసరి యాదగిరి తన తండ్రి ముత్తయ్యకు పెన్షన్ ఇవ్వలేదని కులం పేరుతో 2015లో దూషించాడు. దీంతో అతడు 2015లో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు కావడంతో అప్పటి ఏసీపీ మోహన్‌రెడ్డి ఎస్ఐ రాఘవేంద్ర ఆధ్వర్యంలో కేసు ట్రయల్ సాగింది. దీంతో నిందితుడికి శుక్రవారం నల్లగొండ కోర్టు జడ్జి బి.తిరుపతి యాదగిరికి రూ.2వేల జరిమానాతో పాటు సంవత్సరం శిక్ష విధించినట్లు ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీను తెలిపారు.

- **జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి**

యాదగిరిగుట్ట : పట్టణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి వర్కింగ్ జర్నలిస్టులు శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన విప్ సునీత సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు.

- **వాటర్ క్యాన్ల పంపిణీ**

గుండాల : మండలంలోని వంగాల, నూనెగూడెం గ్రామాల్లో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొర్న నరేష్, కాంగ్రెస్ నాయకులు చిప్పలపల్లి శేఖర్, చిప్పలపల్లి సోమన్న, మల్లేష్, రాజశేఖర్, పొన్నగాని నర్సయ్య, మంగమ్మ, యాదగిరి, బాలనర్సయ్య, సాగర్, పరశురాములు, గణేష్, నర్సిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

- **పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం**

భువనగిరిటౌన్ : పట్టణంలోని రైల్వే అండర్‌పాస్ పనులు త్వరితగతిన పూర్త చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆయన రైల్వే ఇంజనీర్ అధికారితో కలిసి అండర్‌పాస్ నిర్మాణం కోసం సర్వే చేయించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

- **అన్ని వర్గాలను మోసం చేసిన కేసీఆర్**

భువనగిరిటౌన్ : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశారని చివరికి అనాథలను ఆదుకోవడాన్ని విస్మరించారని అనాథ హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. అనాథ పిల్లలకు వెంటనే స్మార్ట్ కార్డులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో చంద్రస్వామి, రామకృష్ణ, శంకర్ ఉన్నారు.

- **బస్ సర్వీసును పునరుద్ధరించాలని వినతి**

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గటుప్పల్ నుంచి నల్లగొండకు బస్ సర్వీసులను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీరాముల నర్సింహ శుక్రవారం నల్లగొండ ఆర్టీసీ డిపో డీఎంకు వినతిపత్రం అందజేశారు. బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సోమవారం నుంచి బస్సులు పునరుద్ధరణ చేయనున్నట్లు డీఎం హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

- **రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం**

వలిగొండ : పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రూ.12కోట్ల 50లక్షలతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను రోడ్డు రవాణా శాఖ అధికారులు శుక్రవారం ప్రారంభించారు. ఈ పనులు రెడ్లరేపాక క్రాస్ రోడ్డు నుంచి మూసీనది బ్రిడ్జి వరకు డబుల్ లైన్ రోడ్డుగా విస్తరించనున్నట్లు ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు.

- **భూమి కబ్జాకు గురికాకుండా చూడాలి**

భువనగిరిటౌన్ : పట్టణంలోని మీనానగర్‌లో సర్వే నంబర్ 963లో ఉన్న ఎకరం వక్ఫ్‌బోర్డు భూమి కబ్జాకు గురి అవుతుందని వెంటనే చర్యలు తీసుకోని కబ్జాకు గురికాకుండా చూడాలని కోరుతూ శుక్రవారం పట్టణానికి వచ్చిన డిప్యూటీ సీఎంకు ముస్లిం మైనార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ బాబా, రఫియోద్దీన్, నజీర్, అయూబ్‌ఖాన్, సిరాజ్ ఉన్నారు.

- **పాఠశాలలకు చేయూత**

రాజాపేట : మండలంలోని చల్లూరు ఉన్నత పాఠశాల పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ ఒక కంప్యూటర్‌ను, రఘునాథపురం ఉన్నత పాఠశాలకు రూ.15వేల విలువగల సౌండ్ సిస్టమ్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ ఉపాధ్యక్షుడు అరవింద్, మండల విద్యాధికారి జే.కృష్ణ, పాఠశాలల హెచ్ఎం బాల్‌రెడ్డి, పీ.రాజు, ఉపాధ్యాయులు భాస్కర్, వనజ, లింగారెడ్డి, స్వామి, అరుణకుమారి పాల్గొన్నారు.

- **దాత సహకారంతో రోడ్డు నిర్మాణం**

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన కొంత మంది రైతులు తమ పంటపొలాలకు వెళ్లేందుకు దారి సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో 4సంవత్సరాల క్రితం ఉపాధిహామీ పథకంలో కొంత మెర నిర్మాణం చేసినా కాలువ ఉండటంతో పూర్తి కాలేదు. దీంతో అక్కడి రైతులు స్వంతంగా రూ.50వేలు జమ చేసుకున్నారు, కాని అది సరిపడక దాత బీజేవైఎం జిల్లా నాయకుడు సుర్వి రాజును సంప్రదించడంతో రూ.లక్ష ఆర్థికసాయంగా అందించాడు. దీంతో రోడ్డు నిర్మాణంతో పాటు కాలువపైన కల్వర్టు నిర్మాణం చేసుకుని సమస్యను పరిష్కరించుకున్నారు.

- **ఎలక్ట్రీషియన్లు లేబర్‌కార్డు కలిగిఉండాలి**

రామన్నపేట : ఎలక్ట్రీషియన్లు గుర్తింపుకార్డు, లేబర్ కార్డును కలిగి ఉండాలని ఎలక్ట్రీషియన్ల యూనియన్ మండల అధ్యక్షుడు ఏటెల్లి శ్రీనివాస్ అన్నారు. మండలానికి చెందిన కుమార్, లక్ష్మణ్ అనే ఎలక్ట్రీషియన్లు గాయపడడంతో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన బాబు ఎలక్ట్రికల్ యజమాని ఖదీర్‌పాష రూ.10వేల ఆర్థికసాయం అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎండీ యూసుఫ్, ఫిరోజ్‌పాష, కిరణ్‌కుమార్, తరుణ్, రాంబాబు, లింగస్వామి పాల్గొన్నారు.